క్లుప్తంగా

సర్టిఫికెట్ల కోసం ముందస్తు దరఖాస్తుల ఆహ్వానం


మాట్లాడుతున్న తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ టౌన్ : పాఠశాలలు జూన్ 12వ తేదీ నుంచి పునః ప్రారంభం అవుతున్నందున వివిధ రకాల సర్టిఫికెట్లు కావాల్సిన విద్యార్థులు, నిరుద్యోగులు, ఇతరత్ర ప్రజలు ముందస్తుగా దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ తహసీల్దారు హరిబాబు కోరారు.బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు పాఠశాలలు ప్రారంభం కాగానే ఒకేసారి కాకుండా ఇప్పటి నుంచే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సిబ్బందికి సహకరించాలన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ మిర్యాలగూడ డిపో పరిధిలోని ప్రయాణికుల సలహాలు, సూచనల స్వీకరణకు గురువారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం బొల్లెద్దు పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.డిపో పరిధిలోని గ్రామాల ప్రజలు సెల్ : 9959226308 నంబరుకు ఫోన్ చేసి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.

నేడు ఆత్మీయ సమ్మేళనం

దేవరకొండ: వరంగల్–ఖమ్మం–నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో గురువారం దేవరకొండ పట్టణంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి మాజీ మంత్రి ఈటల రాజేందర్, బీసీ కమిషన్ మాజీ జాతీయ సభ్యులు ఆచారి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనానికి పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు సన్నాహక సమావేశం

మాడుగులపల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రులతో ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పట్టభద్రులంతా హాజరై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మద్దతు తెలపాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణంలోని 220కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు జరుగుతున్నందున పట్టణ వ్యాప్తంగా, మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం, నందిపాడు, బి.అన్నారం, వెంకటాద్రిపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలతోపాటు దామరచర్ల మండలంలోని నూనావత్‌తండా, తిమ్మాపురం సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు, త్రిపురారం మండలంలోని నాలుగు సబ్‌స్టేషన్ల పరిధిలోని త్రిపురారం, నీలాయగూడం , మాటూరు, పీడీపల్లి ఫీడర్ల కింద ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ కోడిరెక్క రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

డిండి: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలకు బుధవారం ఎంఈఓ సామ్యా నాయక్ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

డిండి: నకిలీతో పాటు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఓ నాగేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని సీడ్స్, పెస్టిసైడ్స్ షాపులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రశీదు పొందాలని, అలా కాకుండా తక్కువ ధరకు వస్తున్నాయని దళారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక


ఎన్నికైన కమిటీ సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని వద్దిపట్ల శ్రీ మదాంజనేయ స్వామి ఆలయ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా యల్లపూరి కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా నగేష్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా చెన్నయ్య, సహాయ కార్యదర్శిగా శివ, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, భజనమండలి కార్యదర్శిగా సత్యనారాయణచారి, సహాయ కార్యదర్శిగా వెంకటయ్యను ఎన్నుకున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సన్నద్ధం

- ఇంటింటికీ ఓటరు స్లిప్పుల పంపిణీ
- 'సాగర్' నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 12,284 మంది
- పురుషులు 8,346.. స్త్రీలు 3,938 మంది
- పోలింగ్ కేంద్రాలు 13


అనుముల మండలం హాలియాలో ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్ఓ

హాలియా : ఉమ్మడి వరంగల్–నల్లగొండ–ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు అధికారులు సమాయత్తమవుతున్నారు. మరోవైపు అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన వారు 2027 మార్చి వరకు పదవిలో కొనసాగనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 52 మంది నిలిచారు. ఉప ఎన్నిక పోలింగ్ ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. బ్యాలెట్ పద్ధతిలో ఎమ్మెల్సీని ఎన్నుకోవాల్సి ఉంటుంది. వరంగల్- నల్లగొండ-ఖమ్మం ఉప ఎన్నికను నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 12,284 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 8,346 మంది, స్త్రీలు 3,938 మంది ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 13 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మాడుగులపల్లి, త్రిపురారం, నిడమనూరు, హాలియా, తిరుమలగిరి(సాగర్), పెద్దవూర మండలాలు ఉండగా నల్లగొండ డివిజన్ పరిధిలో గుర్రంపోడు మండలం ఉంది.

మండలం	పురుషులు	స్త్రీలు	మొత్తంఓటర్లు	పోలింగ్ (కేంద్రాలు)
మాడుగులపల్లి	979	448	1427	2
త్రిపురారం	1347	622	1969	2
నిడమనూరు	1252	639	1891	2
హాలియా	1457	739	2196	2
పెద్దవూర	1376	684	2060	2
గుర్రంపోడు	965	460	1425	2
తిరుమలగిరి	970	346	1316	1
మొత్తం ఓటర్లు	8,346	3,938	12,284	13

ఓటరు స్లిప్పుల పంపిణీ

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో శాసనమండలి ఓట్లకుగాను ఆయా పంచాయతీల పరిధిలో బూత్ లెవల్ అధికారులు ఓటర్లకు పోల్ స్లిప్పులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని మాడుగులపల్లి, త్రిపురారం, నిడమనూరు, హాలియా, పెద్దవూర, గుర్రంపోడు మండల కేంద్రాల్లో రెండు పోలింగ్ కేంద్రాల చొప్పున ఆయా మండల కేంద్రాల్లో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా తిరుమలగిరి(సాగర్) మండలంలో మాత్రం ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేశారు. నాగార్జున సాగర్ నియోజక వర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేశారు. తహసీల్దార్లు ఎన్నికను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి ఓటరుకు ఇంటికెళ్లి ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలని అధికారులు ఆదేశించడంతో బీఎల్ఓలు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ప్రతి ఒక్కరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మన సమాచారం–మన హక్కు అనే అంశంపై సమాచార హక్కు సలహా, సహాయ, రక్షణ సమితి గౌరవ అధ్యక్షురాలు రాయపూడి ఆశలతాజగన్, సామాజిక వేత్త సరికొండ రుషికేశ్వర్‌రాజు ముద్రించిన పుస్తకాలను బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఎమ్మెల్యే విద్యార్థులు, నిరుద్యోగులకు పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం నిరుద్యోగుల సౌకర్యార్థం బీఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో 15వ వార్డు కౌన్సిలర్, దాత మంత్రాల రుణాల్‌రెడ్డి గ్రంథాలయానికి బహూకరించిన ఫ్రిడ్జిని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, గార్లపాటి శేఖర్‌రెడ్డి, గ్రంథాలయ నిర్వాహకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంక్‌ను శుభ్రపరిచిన పంచాయతీ సిబ్బంది


ట్యాంక్‌ను శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ సత్యప్రభ, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర కుమార్

సాక్షి ఎఫెక్ట్..

త్రిపురారం : మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంక్‌ను బుధవారం గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రపరిచారు. ఈ ట్యాంక్‌పై ఇటీవల వీచిన ఈదురుగాలులకు భారీ వృక్షం కూలడంతో నీరు కలుషితమై గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండడాన్ని »మంచినీటి ట్యాంక్‌పై నిర్లక్ష్యం« అనే శీర్షికన బుధవారం సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎంపీడీఓ సత్యప్రభ, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం ఇన్‌చార్జి ఎంపీఓ కొడిరెక్క రాజేందర్ తదితరులు పంచాయతీ సిబ్బందితో కూలిన వృక్షాన్ని తొలగింపజేసి ట్యాంక్‌ను శుభ్రం చేయించారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తనీయొద్దు

- క్వాలిటీ కంట్రోల్ డీఈ శాంతకుమారి


రికార్డులను పరిశీలిస్తున్న డీఈ శాంతకుమారి

డిండి: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని క్వాలిటీ కంట్రోల్ డీఈ శాంతకుమారి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. బుధవారం డిండి మండల కేంద్రంతో పాటు వీరబోయనపల్లి, సింగరాజుపల్లి, రహమంతాపూర్, వావిల్‌కోల్ గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు, పంచాయతీ బోర్లు, మిషన్ భగీరథ పైపులైన్‌లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ నీరు జనాభాకు అనుగుణంగా సరఫరా కావడం లేదని ఆయా గ్రామాల ప్రజలు డీఈ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం నీటి సరఫరాపై రోజు వారీగా పంచాయతీ కార్యాలయాల్లో నమోదు చేసిన రికార్డులను ఆమె తనిఖీ చేసారు. అదేవిధంగా గతేడాది డిండి గ్రామపంచాయతీ పరిధిలో అప్పటి సర్పంచ్ ప్రజల తాగునీటి అవసరాలకు కేటాయించిన నిధులను దుర్వినియోగం చేశాడని ఉప సర్పంచ్ డీఈకి ఫిర్యాదు చేశారు. ఆమె వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నగేష్, ఏఈ సుభాష్, గ్రామకార్యదర్శి జంగయ్య తదితరులున్నారు.

ఇద్దరికి గాయాలు

కొండమల్లేపల్లి : రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొండమల్లేపల్లి మండలం కోల్‌ముంతలపహాడ్ గ్రామానికి చెందిన వస్కుల కృష్ణయ్య, వెంకటయ్య బుధవారం రాత్రి మండల కేంద్రం నుంచి స్కూటీపై స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట యూటర్న్ తీసుకుంటున్న మరో బైక్‌ను వీరు వేగంగా వెళ్లి స్కూటీతో ఢీకొట్టారు. ప్రమాదంలో వస్కుల కృష్ణయ్య, వెంకటయ్యకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బీమా చెక్కు అందజేత

మిర్యాలగూడ : పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గద్ద వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతనికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉంది. పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బుధవారం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు నల్లమోతు సిద్దార్థ, మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డితో కలిసి వెంకన్న కుటుంబానికి అందజేశారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు.. పట్టభద్రుల ద్రోహులు

- తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ముత్తినేని వీరయ్య

మిర్యాలగూడ: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టభద్రుల ద్రోహులని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగుల కోసం శ్రమించే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రతి ఏడాది 2కోట్ల ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన బీజేపీని, నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సమస్య పరిష్కారం

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్య పరిష్కారం అవుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దివ్యాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ బుధవారం పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, కాకునూరి బసవయ్య, పొలగాని వెంకటేష్, మురళి యాదవ్ ఎంపీటీసీ రాగిరెడ్డి నాగలక్ష్మిజగ్గారెడ్డి, బెజ్జం సాయి, తమ్మడబోయిన అర్జున్, సలీం, బోప్పిడి నగేష్, గౌసు, విజయ్, బోంగరాల కిరణ్, నాగరాజు, భాస్కర్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటి మాట్లాడుతున్న ఫారెస్ట్ అధికారులు

- దేవరకొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సాయిప్రకాష్

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని దేవరకొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సాయిప్రకాష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో సిబ్బందితో ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. మానవ మనుగడకు జీవ వైవిధ్య సమతుల్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. చెట్లను నరకడం,అడవులను ఆక్రమించడంతోనే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి ఎఫ్ఆర్ఓ భాస్కర్, ఎంకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, దేవరకొండ, కంబాలపల్లి రేంజ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


రాకేష్ అంజి శివకుమార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు బుధవారం ఇటీవల విడుదలైన ఎన్ఎంఎంఎస్ ఫలితాల్లో ప్రతిభ కనపర్చినట్లు పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాస్ తెలిపారు. ఆర్థికంగా వెనకబడి ప్రతిభ ఉన్న విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడానికి ఎంపిక చేసే ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) పరీక్షను ప్రతి యేడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాకేష్, అంజి, శివకుమార్‌లు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి యేడాది రూ.12వేల చొప్పున నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనం అందుతుందని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు నోవా, రెడ్యానాయక్, పార్వతమ్మ, మధుసూదన్, భాను, వినయ్, విజయ్‌భాస్కర్, శశిధర్‌రెడ్డి, చంద్రకళ, మోతీలాల్, సునీత అభినందించారు.

ఫొటో స్టూడియోలో చోరీ

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని ఓ ఫొటో స్టూడియోలో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం చోరీకి పాల్పడ్డాడు. మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన పాడిశెట్టి వీరయ్య పట్టణంలోని రెడ్డీకాలనీలో శ్రీ వెంకటేశ్వర డిజిటల్ స్టూడియో నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే మధ్యాహ్నం భోజనానికి వెళ్లగా ఓ వ్యక్తి కస్టమర్‌లా వచ్చి కౌంటర్‌లో ఉన్న 300 మోడల్ కెమరాను తీసుకుని వెళ్లిపోయాడు. వీరయ్య తిరిగి వచ్చి చూస్తే కెమరా కనిపించకపోవడంతో సీసీ ఫుటేజీలో చూడగా గుర్తు తెలియని వ్యక్తి కెమరా చోరీ చేయడం గుర్తించి వన టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుపేర్కొన్నారు.

వైభవంగా లక్ష్మీనారసింహుడి కల్యాణం


ఆలయంలో హోమం నిర్వహిస్తున్న అర్చకులు, పూజలో పాల్గొన్న భక్తులు

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో వెలసిన లక్ష్మీనారసింహుడి జయంతిని పురస్కరించుకుని బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి తిరుమల జగన్‌మోహనాచార్యులు, కార్తీక్ ఆచార్య ఆధ్వర్యంలో ముందుగా స్వామివారికి అభిషేకం, నారసింహ హోమం తదితర పూజలు జరిపించారు. నర్లకంటిగూడెం, బాబుసాయిపేట, గజలాపురం, అభంగాపురం,పూసలపాడు, కుక్కడం గ్రామల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వీధుల వెంట నృత్యాలతో స్వామి వారిని ఊరేగించారు.

పల్లెల్లో నిరుపయోగంగా నీటి ట్యాంకులు


మాచినపల్లిలో వృథాగా ఉన్న నీటిట్యాంకు

మాడుగులపల్లి : మండలంలోని చాలా గ్రామాల్లో నీటి ట్యాంకులు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామీణ నీటి సరఫరా పథకంలో భాగంగా గత ప్రభుత్వాలు రూ.లక్షల నిధులు వెచ్చించి పల్లెల్లో ట్యాంకులు నిర్మించాయి. తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం పేరుతో కొత్తగా ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికీ నల్లాల ద్వారా నీటిని సరఫరా చేయడంతో నాటి నుంచి ఈ ట్యాంకులు వినియోగానికి నోచలేదు. దాంతో పట్టించుకునే వారు కరువై పైపులైన్లు పగిలి, నల్లాలు విరిగి, పైకప్పులు ధ్వంసమై, ప్లాట్‌ఫాంలు కూలిపోయి చుట్టూ చెత్తచెదారం పేరుకుపోయి అధ్వానంగా మారాయి. ట్యాంకులకు మరమ్మతులు చేసి అవసరాలను అనుగుణంగా వినియోగించాల్సిన స్థానిక అధికారులు అటుగా దృష్టిపెట్టకపోవడంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ట్యాంకులు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సచివాలయంలోని ఆర్థికశాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇస్తామంటూ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయని వివరించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని బకాయిలను విడుదల చేసి ఆదుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రవి కిరణ్ తదితరులున్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ


వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ తదితరులు

- దేవరకొండ డీఎం రాజీవ్ ప్రేమ్‌కుమార్

దేవరకొండ: ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్యంపై సంస్థ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు దేవరకొండ డిపో మేనేజర్ రాజీవ్‌ప్రేమ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం దేవరకొండ ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఆర్టీసీ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు,ఆర్టీసీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారి వెంట వాహనాలు నిలపకూడదు

మాడుగులపల్లి : నార్కట్‌పల్లి–అద్దంకి ప్రధాన రహదారి వెంట ఇష్టానుసారంగా వాహనాలు నిలుపొద్దని ఎస్ఐ శోభన్‌బాబు సూచించారు. మండల కేంద్రంలో బుధవారం సిబ్బందితో కలిసి రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించి రోడ్డు వెంట లారీలు, ఇతర వాహనాలు నిలిపిన డ్రైవర్లతో మాట్లాడారు. రహదారి వెంట వాహనాలు నిలిపి ప్రమాదాలకు కారణం కావొద్దన్నారు. ఆటోలు, మినీ ట్రక్కుల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రుద్రారం చెరువు ఆక్రమిత భూమి పరిశీలన


ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసరావు

మిర్యాలగూడ: ఎవరైనా చెరువుల భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ ఆర్డీఓ శ్రీనివాసరావు హెచ్చరించారు. మిర్యాలగూడ మండలంలోని ఆక్రమణకు గురైన రుద్రారం చెరువును బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఐబీ అధికారులు చెరువు డివిజన్ సర్వేయర్ బాలాజీతో కలిసి వెంటనే చెరువుకు హద్దులు పెట్టాలన్నారు. చెరువు భూములను ఆక్రమించిన రైతులపై చర్యలు తీసుకోవాలని ఐబీ అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ అపహరణ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల గ్రామపంచాయతీకి చెందిన ట్రాక్టర్ ట్రాలీని ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి ధన్సింగ్ అందించిన సమాచారం మేరకు కొండమల్లేపల్లి మండల అభివృద్ధి అధికారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. కాగా, ఆ ట్రాక్టర్ ట్రాలీ రూ.1,84,000 విలువ ఉంటుందని గ్రామ కార్యదర్శి ధన్సింగ్ తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను పట్టభద్రులు నమ్మొద్దు


మిర్యాలగూడ : కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో అధ్యాపకులను ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు


దేవరకొండలో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : పదేళ్లుగా నిరుద్యోగ సమస్యను పట్టించుకోని బీఆర్ఎస్‌ను, మాయమాటలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని పట్టభద్రులు నమ్మొద్దని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు కోరారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుధవారం మిర్యాలగూడలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, నాగిరెడ్డి, కొండేటి సరిత, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి. కొండేటి శేఖర్ తదితరులున్నారు

బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం

దేవరకొండ: ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం దేవరకొండ పట్టణంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపి నాయకులు నక్క వెంకటటేష్‌యాదవ్, వసుకుల సుధాకర్ మాట్లాడుతూ పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పల వెంకటేష్, నేతాళ్ల వెంకటేష్, జల్దా భాస్కర్, సముద్రాల సమదేవ్,తదితరులున్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి : బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల బాషా, చెనమోని రాములు, శివర్ల రమేశ్‌యాదవ్, అనిల్‌రెడ్డి, అనిత, బొడ్డు మహేశ్, రాధాకృష్ణ, రమణారావు తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమావేశమైన త్రిపురారం మండల కేంద్రం విద్యానగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు